నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 17 మే 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# పెరిగిన ఓటింగ్ శాతం...... ఏ పార్టీ కి అనుకూలం

-పట్టణాలలో కూడా పెరిగిన ఓట్ల శాతం
-అత్యధికం కందుకూరు
-అత్యల్పం నెల్లూరు రూరల్

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం ను ఎట్టకేలకు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. నెల్లూరు జిల్లా లో అత్యధికముగా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం లో ఓటింగ్ శాతం నమోదు కాగా, అత్యల్పం గా నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో నమోదు కావడం విశేషం. దీంతో ఓటింగ్ శాతం ఏ పార్టీ కి అనుకూలమో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

**పట్టణం లో కూడా పెరిగిన ఓట్లు....**

ఎన్నికల సమయంలో ఓట్లు వేయడం లో బధకానికి మారు పేరు అయినా పట్టణ ప్రాంత ఓటర్లు ఈ ఎన్నికల్లో బధకాన్ని వదులుకోని ఓట్లు వేసేందుకు మొగ్గు చూపారు. నెల్లూరు నగరం లో 2014లో 57.02శాతం ఓట్లు పోలైతే 2019లో 65.42శాతం ఓట్లు పోలు అయినాయి. ప్రస్తుతం ఎన్నికల్లో 71.72శాతం కు ఓట్లు పెరగడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో సైతం 2014లో 60.14శాతం ఓట్లు పోలైతే 2019లో 65.16శాతం ఓట్లు పోలు అయినాయి. 2024లో ఆ ఓట్లు శాతం




67.76కు పెరిగింది. ఈ పట్టణ ఓట్లు పెరుగుదల ఎప్పుడూ ప్రతి పక్షానికి విజయం తెచ్చి పెట్టింది.   .

**పెరిగిన ఓట్ల శాతం.........**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో 2014ఎన్నికల్లో ఓట్ల శాతం పెరగడం గమనార్హం. కందుకూరు నియోజకవర్గం లో 2014లో 88.25శాతం నమోదు అయితే 2019లో 88.86శాతం ఓట్లు నమోదు అయ్యాయి. 2024లో ఆ శాతం 88.96 కు పెరిగి పోయింది. కావలి నియోజకవర్గం లో 2014లో 79.01కాగా 2019లో 76.19శాతం కు తగ్గి పోయింది. 2024ఎన్నికల్లో ఓట్ల శాతం 83.03కు భారీగా పెరిగి పోయింది. ఆత్మకూరు నియోజకవర్గం లో 2014లో 78.08కాగా 2019లో 82.14 గా నమోదు అయింది. 2024లో 83.03శాతం గా నమోదు అయింది. కోవూరు నియోజకవర్గం లో మాత్రం 2014లోనే ఎక్కువ శాతం ఓట్లు పోలయినాయి. 2014లో 80.17శాతం ఓట్లు పోలు కాగా 2019లో 77.92శాతం కు తగ్గిపోయింది. 2024లో 79.29శాతం తో మరల ఓటింగ్



శాతం పెరిగింది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం లో 2014లో 57.02శాతం కాగా 2019లో 65.42శాతం ఓట్లు పోలు అయినాయి. 2024 లో 71.72గా ఓటింగ్ శాతం గా నమోదు అయింది.నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో 2014లో 60.14కాగా 2019లో 65.16గా ఉన్నా ఓటింగ్ శాతం 2024లో 67.76గా నమోదు అయింది. ఉదయగిరి నియోజకవర్గం లో 2014లో 77.15కాగా 2019లో 79.48గా ఉన్నా ఓటింగ్ శాతం 2024లో 81.92గా నమోదు అయింది. సర్వేపల్లి నియోజకవర్గం లో 2014లో 84.90కాగా,2019లో 82.42గా ఉన్నా ఓటింగ్ శాతం 2024లో 83.88శాతం గా నమోదు అయింది. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఓట్ల శాతం 79.05గా నమోదు అయింది.

**అత్యధికం కందుకూరు... అత్యల్పం నెల్లూరు రూరల్...**

నెల్లూరు జిల్లా లోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికం గా కందుకూరు లో 88.96శాతం నమోదు కాగా అత్యల్పం గా నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం లో 67.76శాతం గా నమోదు అయింది.

## స్ట్రాంగ్ రూంల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ ఎం హరినారాయణన్  సూచించారు. గురువారం నెల్లూరు రూరల్ మండల పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటుచేసిన రిజిష్టరులో సంతకం చేసిన కలెక్టర్, పోలీసు అధికారులతో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీని పరిశీలించారు. ఈ గ్యాలరీలో రాజకీయపార్టీల అభ్యర్ధులు, ప్రతినిధులు కౌంటింగ్ ప్రక్రియను వీక్షించేందుకు సిసి టీవీలను ఏర్పాటుచేశారు. అలాగే 8 నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను మానిటరింగ్ చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందితో ఏర్పాటుచేసిన కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## కౌంటింగ్ హాల్ ఏర్పాట్లు పర్యవేక్షించిన ఆర్.ఓ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల చివరి ప్రక్రియను అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని 117- నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., తెలిపారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ చంద్రయ్య, సిటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీసు విభాగం అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ మొత్తం 8 నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను ఈ కేంద్రం ద్వారా ప్రకటించనున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూముల భద్రత, కౌంటింగ్ హాల్ లో జరిగే ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులకు పారదర్శకంగా ప్రదర్శించేందుకు వీలుగా భారీ టివిలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన అన్ని మార్గదర్శకాలు పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆర్.ఓ స్పష్టం చేసారు.

## ఈవీఎంలను భద్రపరిచిన ... స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఎస్పీ హరీఫ్

-24 గంటలు కేంద్ర బలగాలతో బందోబస్తు
- సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ


6లో...

## విలేకర్లు కావలెను

జర్నలిజం మీద ఆసక్తి కలవారికి మంచి అవకాశం.
నెల్లూరు జిల్లా లోని అల్లూరు, దగదర్తి, విడవలూరు, ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, రాపూరు, కలువాయి, కొండాపురం మండలాలకు విలేకర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలవారు సంప్రదించండి.
నెల్లూరు జిల్లా బ్యూరో ఛీఫ్ & బ్రాంచ్ మేనేజర్ :
7659842434,9121026025

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఆస్కార్ శతాబ్ది ఉత్సవాలను ఏ సంవత్సరంలో నిర్వహించనున్నారు?**
1. 2025 2. 2026
3. 2027 4. 2028

**2. కార్బన్ డయాక్సైడ్ తో పాటు పలు గ్రీన్ హౌస్ వాయువులను శోషించుకుని కాలుష్యాన్ని తగ్గించ గలిగే సరికొత్త పదార్థాన్ని ఇటీవల ఏ దేశ శాస్త్రవే త్తలు కనుకొన్నారు?**
1. UK, చైనా 2. చైనా, అమెరికా
3. జపాన్, U. K 4. భారత్, అమెరికా

**3. 2023 లో సోలార్ పవర్ లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశంగా అవతరించిన దేశం?**
1. చైనా 2. భారత్
3. బ్రెజిల్ 4. అమెరికా

**4. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
1.జలవరణాన్ని జలచరాలను పరిరక్షించేందుకు హైదరాబాదులోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ సరికొత్త ఎన్విరాన్మెంటల్ డిఎన్ఏ విధానాన్ని రూపొందించింది.
2.తొలిసారి తూర్పు కనుమల్లో ఈ విధానాన్ని విని యోగించి అక్కడి జలవనరులలో చొరబడిన నిషేధిత క్యాట్ ఫిష్ సంతతిని సమర్థవంతంగా గుర్తించింది.
3.క్యాట్‌ఫిష్‌ను వేగంగా గుర్తించేందుకు ఈ విధానం తోడ్పడుతుందని సిసిఎంబి పరిశోధకులు పేర్కొన్నారు.
4. పైవన్నీ సరైనవే

**5. ప్రఖ్యాత ఆంగ్ల రచయిత రస్కిన్ బాండ్ సాహిత్య అకాడమీ ఫెలోషిప్‌ను అందుకోవడం జరిగింది. మరి ఈయన భారత దేశంలో ఎక్కడ జన్మించారు?**
1. హిమాచల్ప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
3. ఉత్తర్ప్రదేశ్ 4. మేఘలాయ

**6. 2024-25 భారత ఆర్థిక వ్యవస్థ ఎంత శాతానికి పైగా వృద్ధిని నమోదు చేయవచ్చని ఆర్థిక విధానాల పరిశోధన సంస్థ NCAER అంచనా వేయడం జరిగింది?**
1. 7% 2. 6.8%
3. 6.4% 4. 7.2%

**7. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
1.2024 సంవత్సరానికి గాను ప్రపంచ ఆహార పురస్కారానికి "క్యారీఫౌలర్, జెఫ్రిహటిన్లు ఎంపిక య్యారు
2.అమెరికా విదేశాంగశాఖ 2024 మే 9న అవార్డులను ప్రకటించింది.
3. క్యారీ ప్రపంచ ఆహార భద్రత కార్యక్రమానికి అమెరికా ప్రత్యేక అంబాసిడర్ గా ఉన్నారు
4. బ్రిటన్ కి చెందిన జె ఫ్రీ వ్యవసాయ శాస్త్రవేత్త, అంతర్జాతీయ పంటల వైవిధ్య ట్రస్టులో కార్య నిర్వాహక బోర్డు సభ్యుడుగా ఉన్నారు.
1. 1&2 మాత్రమే 2. 2&3 మాత్రమే
3. 3&4 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**8. ఇటీవల ఆసియాలో అతిపెద్ద విమాన వాహకనౌకను తయారుచేసిన దేశంగా ఏదేశం రికార్డు సృష్టించింది?**
1. చైనా 2. సౌదీఅరేబియా
3. భారత్ 4. శ్రీలంక



## చాంగే-6 మిషన్‌ను ప్రయోగించిన దేశం..?

**9. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన " కొలిన్మన్రో" ఏ దేశానికి సంబంధించిన ఆటగాడు?**
1. ఇంగ్లాండ్
2. న్యూజిలాండ్ 3. ఆస్ట్రేలియా
4. దక్షిణాఫ్రికా

**10. ఇటీవల ఏదేశంలో మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ (మెర్స్) కరోనా వైరస్‌కు సంబంధించిన కేసులు నమోదు కావడం జరిగింది?**
1. సౌదీ అరేబియా 2. ఆఫ్ఘనిస్తాన్
3. పాకిస్తాన్ 4. ఉజకిస్తాన్

**11. రెండోప్రపంచయుద్ధంలో నాజీ జర్మనీనీ ఓడించి నందుకు గుర్తుగా జరుపుకునే" విక్టరీడే" వేడుకలను ఇటీవల ఏదేశంలో ఘనంగా నిర్వహించడం జరిగింది?**
1. అమెరికా 2. రష్యా
3. జర్మనీ 4. జపాన్

**12. ఇటీవల వార్తలలో నిలిచిన" ఐస్పేస్ అనే ప్రైవేట్ అంతరిక్షసంస్థ" ఏదేశానికీ సంబంధించింది?**
1. జపాన్ 2. సింగపూర్
3. అమెరికా 4. చైనా

**13. భారత్‌లోని హిందువుల జనాభా తగ్గుతుందని, మైనార్టీల జనాభా క్రమంగా పెరుగుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి అధ్యయనంలో తేలింది. 1950 నుంచి 2015 మధ్య దేశంలోని మొత్తం జనాభాలో హిందువుల జనాభా ఎంత శాతం తగ్గినట్లు పేర్కొంది?**
1. 7.7% 2. 7.8%
3. 6.8% 4. 6.7%

**14. గూగుల్ తన డిజిటల్ వాలెట్ అప్లికేషన్ "గూగుల్ వాలెట్ సేవల్ని "ఇటీవల ఏ దేశంలో ప్రారంభించింది?**
1. అమెరికా 2. సౌదీఅరేబియా
3. భారత్ 4. రష్యా

**15. 2023-24 భారత జిడిపి వృద్ధి ఎంత శాతంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన పేర్కొన్నారు?**
1. 8% 2. 7%
3. 9% 4. 6%

**16. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఉగ్రవాద నిరోధక ట్రస్ట్ ఫండ్ కు భారత్ ఎన్ని లక్షల డాలర్లను విరాళంగా అందజేయడం జరిగింది?**
1. 5 లక్షల డాలర్లు 2. 6 లక్షల డాలర్లు
3. 7 లక్షలడాల్లర్లు 4. 4 లక్షలడాల్లర్లు

**17. దేశంలోనే తొలి ప్రైవేట్ రైలు సర్వీసును జూన్ 4 నుంచి ఏ రాష్ట్రంలో ప్రారంభించనున్నారు?**
1. గుజరాత్ 2. కేరళ
3. కర్ణాటక 4. తమిళనాడు

**18. కేరళలో వెస్ట్‌నైల్ ఫీవర్‌ను మొదటిసారిగా ఏ సంవత్సరంలో గుర్తించడం జరిగింది?**
1. 2007 2. 2011
3. 2014 4. 2019

**19. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా ఏ రోజున బాధ్యతలు చేపట్టారు?**
1. మే 4 2024 2. మే 5 2024
3. మే 6 2024 4. మే 7 2024

**20. ఈక్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?**
1. 18వ లోక్సభ ఎన్నికల్లో షోంపెన్తెగప్రజలు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకున్నారు
2. ప్రస్తుతం 75 పివిటీజి కమ్యూనిటీ ప్రజల జనాభాతో కలిపి 8.6% తెగలజనాభా భారత దేశంలో కలదు
3. షోంపెన్తెగ వారు గ్రేట్ నికోబార్ ద్వీపానికి సంబంధించిన వారు.
4. వీరి ప్రధాన జీవనోపాధి వేట, వనరుల సేకరణ, చేపలు పట్టడం, ఉద్యానవన కార్యకలాపాలు.
1. 1&2 మాత్రమే 2. 2&3 మాత్రమే
3. 1&4 మాత్రమే 4. పైవన్నీ సరైనవే

**21. ఈ క్రింది వాటిలో సరైన ప్రవచనాన్ని గుర్తించండి?**
1. కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు తమిళనాడు తీరంలో కనుగొన్న ఒక జీవికి బాటలిప్స్ చంద్రయానీ అని నామకరణం చేశారు.
2. ఇది మెరైన్ టార్డిగ్రేడ్ల జాతికిచెందినది
3. అంతరిక్ష వాతావరణాన్నికూడా తట్టుకొని నిలిచిన తొలి జీవి ఇదే
4. టార్డిగ్రేడ్లను నీటి ఎలుగుబంట్లు అని కూడా పిలుస్తారు
1. 1&2 మాత్రమే 2. 3&4 మాత్రమే
3. 1&4 మాత్రమే 4. పైవన్నీ సరైనవే

**22. చిన్న పిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు, న్యూమేనియాను నిర్ధారించేందుకు ఏఐఐటి వైర్లెస్ డిటెక్టర్‌ను ఆవిష్కరించింది?**
1. ఐఐటి హైదరాబాద్
2. ఐఐటి మద్రాస్
3. ఐఐటీ బాంబే
4. ఐఐటీ కాన్పూర్

**23. చంద్రుడి ఉపరితలం నుంచి శిలలు, మట్టి నమూనాలు సేకరించేందుకు చాంగే-6 మిషన్‌ను ఇటీవల విజయవంతంగా ప్రయోగించిన దేశం?**
1. చైనా 2. దక్షిణకొరియా
3. జపాన్ 4. జర్మనీ

**24. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఎఫ్-16 యుద్ధ విమానాన్ని ఇటీవల ఏ దేశం విజయవంతంగా పరీక్షించింది?**
1. జపాన్ 2. రష్యా
3. అమెరికా 4. ఇజ్రాయిల్

**25. భారత మహిళల హాకీ కెప్టెన్‌గా ఇటీవల నియమితులైన వారు?**
1. సలీమాటెటే 2. నవనీత్ కౌర్
3. ముంతాజ్ ఖాన్ 4. బిచ్చు దేవి

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)4 | 2)1 | 3)2 | 4)4 | 5)1 | 6)1 |
| 7)4 | 8)1 | 9)2 | 10)1 | 11)2 | 12)1 |
| 13)2 | 14)3 | 15)1 | 16)1 | 17)2 | 18)2 |
| 19)3 | 20)4 | 21)4 | 22)1 | | |
| 23)4 | 24)3 | 25)1 | | | |



**యన్.జగదీష్,**
**ఫ్యాకల్టీ, S. V అకాడమీ,**
**తిరుపతి.**

## నాలుగో దశలో భారీ పోలింగ్...

నాలుగో విడతలో భాగంగా దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లోని 96 లోక్‌సభ స్థానాలకు మే 13న ఎన్నికలు నిర్వహించారు. రాత్రి 10 గంటల సమయానికి 64.05 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. జమ్ముకశ్మీర్‌లో అత్యల్పంగా 37.93శాతం, పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 75.56 శాతం ఓటింగ్ నమోదైంది. ఏపీలో 72 శాతం, బీహార్‌లో 56.75%, జార్కండ్‌లో 64.59%, మధ్యప్రదేశ్‌లో 71.72%, మహారాష్ట్రలో 57.58%, ఒడిశాలో 64.81%, తెలంగాణలో 64%, ఉత్తరప్రదేశ్‌లో 58.05 శాతం పోలింగ్ నమోదైనట్టు ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి.




**ఏపీలో భారీ స్థాయిలో ఓటింగ్**

ఏపీలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ప్రస్తుత పోలింగ్ ట్రెండ్ ప్రకారం 80 శాతం ఓటింగ్ దాటేలా కనిపిస్తోంది. గతంలో 2009లో 72.70 శాతం, 2014 లో 74.64 శాతం, 2019లో 80.39 శాతం.. ఇలా ప్రతీ ఎన్నికల్లోనూ ఏపీలో పోలింగ్ శాతం పెరిగింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 80.4 శాతం ఓట్లతో ఆంధ్రప్రదేశ్ దేశం లోనే రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు 61.59 శాతంగా నమోదైంది.

# కోవూరు నియోజకవర్గం

# చేయి చేయి కలుపుదాం - డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-**జాతీయ డెంగు దినోత్సవంలో భాగంగా U PHC vaccine-1 పరిధిలో అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించబడింది. ముందుగా గురువారం పెద్దలకు క్షయ వ్యాధి నివారణ టీకా వేసే కార్యక్రమము గురించి వైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్ వివరించారు. తర్వాత మాట్లాడుతూ ప్రజలకు డెంగీ వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. , రాబోవు వర్షాకాలంలో దోమల నియంత్రణకై తీసుకోవలసిన జాగ్రత్తలు, డెంగీ మరియు మలేరియా వంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ప్రతి ఫ్రైడే డ్రై డే గా పటించుటలో, నీటి నిల్వలు లేకుండా శుభ్రత పాటించాలని తెల్పారు. సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారిద్దాం అనే నినాదం చేపట్టుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు



, డా. మనోజ్ కుమార్ సూపర్వైజర్ కే పద్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి నిల్వలు లేకుండా శుభ్రత పాటించాలి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-**జాతీయ డెంగు దినోత్సవంలో భాగంగా జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించబడింది. ముందుగా గురువారం పెద్దలకు క్షయ వ్యాధి నివారణ టీకా వేసే కార్యక్రమము గురించి వైద్యాధికారి డాక్టర్.అహమ్మద్ బాబు వివరించారు. తర్వాత మాట్లాడుతూ ప్రజలకు డెంగీ వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కోవూరు సబ్ యూనిట్ ఆఫీసర్ , రాబోవు వర్షాకాలంలో దోమల నియంత్రణకై తీసుకోవలసిన జాగ్రత్తలు, డెంగీ మరియు మలేరియా వంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ప్రతి ఫ్రైడే డ్రై డే గా పటించుటలో, నీటి నిల్వలు లేకుండా శుభ్రత పాటించాలని తెల్పారు. సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారిద్దాం అనే నినాదం చేపట్టుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.అహమ్మద్ బాబు, డా.వినయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు, %ఎజుూ% సుబ్బా రెడ్డి, సూపర్వైజర్ లు , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్వెటర్ బహుకరణ



**కోవూరు (మేజర్ న్యూస్ )** కోవూరు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ని పెళ్లకూరు కాలని ముస్లిం ప్రార్థన మందిరం వారు మస్జిద్ కు ఇన్వర్టర్ కావాలని కోరగా ఎన్నికలు ముగిసిన కానీ తాను ఇచ్చిన హామీని నెరవేర్చిన మనసున్న నాయకుడు మన నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అని ముస్లిం లు ధన్యవాదములు తెలిపారు.

## బస్సు లారీ ఢీ ..తప్పిన ప్రాణాపాయం



**బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )**బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలోని రాఘవ రెడ్డి కాలనీ వద్ద ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. పామూరు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును నెల్లూరు వైపు నుండి ఆత్మకూరు వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 80 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో పదిమందికి స్వల్ప గాయాలు అయ్యాయి.గాయపడిన వారిని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన లారీ డ్రైవర్ పరారయ్యాడు. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# వైసిపి దాడులు చేస్తుంటే ..మేము గాంధీ మహాత్ములం కాదు



**టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**వైసీపీ నేతలు దాడులు చేస్తుంటే..మేం గాంధీ మహాత్ములం కాదని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ అన్నపూర్ణ లాంటి ఏపీని పాత బీహార్ లా మార్చడం దుర్మార్గమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కిరాయి గూండాలతో టీడీపీ శ్రేణులపై దాడులు చేయిస్తున్నారన్నారు. దాడులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేలు, మంత్రులు జూన్ 4 తర్వాత ఫలితం అనుభవించక తప్పదన్నారు

జన్మనిచ్చిన తల్లి, తోడబుట్టిన చెల్లెళ్లే కాదు..కడప ప్రజలు కూడా జగన్మోహన్ రెడ్డిని తిరస్కరించారన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలో ఆయన సీట్ల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఎదురుకాబోతోందన్నారు.

తెలుగుదేశం పార్టీ కూటమి 130కి పైగా సీట్లతో అధికారం చేపట్టబోతోందని మే 13న ఎన్నికలు అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరిగాయన్నారు. ఐదేళ్లలో అన్నపూర్ణ లాంటి ఏపీని జగన్మోహన్ రెడ్డి అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చారను. చట్టాలను తన కాళ్ల కింద నలిపేశారు. ఐఏఎస్, ఐపీఎస్ లను కూలీలుగా మార్చుకున్నారన్నారు. కీలకమైన వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖలకు ఏకంగా తాళం వేసేశాడన్నారు. నిండు అసెంబ్లీలో ఎమ్మెల్యేలందరూ చర్చించి చేసిన తీర్మానాలను గౌరవించకుండా చెత్తబుట్టలో వేసేశాడని చట్టసభల నిర్ణయాలకు, వ్యవస్థలకు విలువ లేకుండా చేసి ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టుగా పాలన సాగించాడని రెండు, మూడు దశాబ్దాల క్రితం బీహార్ రాష్ట్రంలోని పరిస్థితులను ఏపీలో ఇప్పుడు చూపించాడన్నారు.పోలింగ్ సరళిని గమనించిన తర్వాత వైసీపీ నేతల్లో ప్రస్టేషన్ పీక్ కి చేరింది. దాడులు, దుర్మార్గాలకు పాల్పడుతున్నారన్నారు

# అంకురార్పణ తో ప్రారంభమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.





**నెల్లూరు కల్చరల్ న్యూస్ మే 16:** నెల్లూరు జిల్లాలో ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలి రోజు అంకురార్పణ లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.నరసింహా కొండ.పై వెలసివున శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేదపండితుల శాస్త్రోత్వంగా మొదటి రోజు ఆరంభించారు. చిన్నారులు నుత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి.శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు గురువారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులు గారి ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య అంకురార్పణ తో వైభవంగా ప్రారంభం అయ్యాయి,ఈ సంధర్భంగా పుట్ట మన్ను తీసుకుని వచ్చి విశేష పూజలు నిర్వహించడం నిర్వహించారు.ఉభయ కర్తలు గా దువ్వూరు నరసింహులు బ్రదర్స్ వ్యవహరించగా కార్యనిర్వహణాధికారి శ్రీ వి గిరికృష్ణ గారు,అర్చక సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.మీనాక్షి నృత్యలయ ఆర్ట్స్ వారిచే కూచిపూడి భరత నాట్యం ,పాశం మస్తానయ్య వారిచే సత్యహరిశ్చంద్ర కాటి సీను భక్తులను అలరించాయి. ప్రకృతి సౌందర్యం, విద్యుత్ కాంతుల నడుమ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం దర్శనమిస్తుంది.

# మృతులకుటుంబాలకు "కంచి" ఆర్ధికసాయం

### -ఆరు కుటుంబాలకు 60వేలు పంపిణీ

### -"కంచి" వితరణకు పులకించిన బాధితులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పధకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి ఏడాదికాలంగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆరునెలలుగా కొనసాగిస్తుండగా గురువారం ఇటీవల మృతిచెందిన ఆరు కుటుంబాలకు,10వేల రూపాయల వంతున 60వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. నిత్యాన్నదానం కార్యక్రమంతోపాటు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్ధికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి గతఅక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. దాంతోపాటు ఆత్మకూరులో మృతదేహాలను తరలించేందుకు కైలాసరధాన్ని , నాలుగు శీతల శవపేటికలనుకూడా స్వంత నిధులతో సమకూర్చారు. గురువారం ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, సభ్యులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు ఆత్మకూరులోని 7వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన షేక్ ఖాదర్‌బాషా కుటుంబాన్ని, 3వవార్డులో ఇటీవల మృతిచెందిన కొప్పవరపు వెంకటశేషయ్య కుటుంబాన్ని ,12వవార్డుపరిధిలో మృతిచెందిన మాముడూరు గోపికృష్ణ కుటుంబాన్ని, 9వవార్డు పరిధిలో మృతిచెందిన దేవరపల్లి లక్ష్మమ్మకుటుంబాన్ని,11వవార్డుపరిధిలో మృతిచెందిన తంగిళ్ళపల్లిపెద లక్ష్మమ్మ కుటుంబాన్ని, 12వవార్డుపరిధిలో మృతిచెందిన కటారి నాగరాజు కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, ప్రతినిధులు పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 60వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపడంతోపాటు అయినవారే



ఆదుకోని నేటి తరుణంలో కంచి పరమేశ్వరరెడ్డి ఈవిధంగా సాయమందించడం అత్యంత సంతోషదాయకంగా ఉందంటూ పులకించిపోయి ఆనందబాష్పాలు రాల్చారు. కంచి సేవానిరతిని వారంతా కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. సామాజికసేవ లక్ష్యంగా, మానవసేవయే మాధవసేవగా భావిస్తూ, సేవలోనే అత్యంత సంతృప్తి లభిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల్పించానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, అందరి సహకారంతో తమ సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నానని పేర్కొంటున్న పరమేశ్వరరెడ్డి సేవలను వారు కొనియాడి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈసేవలతోపాటు ఈ మండువేసవిలో ప్రయాణీకుల సౌకర్యార్ధం వారి దాహార్తి తీర్చేందుకు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద పెద్దఎత్తున కూలింగ్ తాగునీరు, మజ్జిగ సరఫరా కేంద్రాన్ని కూడా కంచి ప్రారంభించారు. నిత్యం రద్దీగా ఉండే నెల్లూరుపాళెం కూడలిలో కూడా ఆయన తాగునీటి సరఫరాకేంద్రాన్ని ఏర్పాటుచేశారు. దాంతో జనాలు ఈగ్రీష్మతాపంలో చల్లటితాగునీటితో ఉపశమనం పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రస్ట్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యలు వ్యయం -లక్ష్యం పూజ్యం





### -నిర్లక్ష్యానికి నిదర్శనం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరులో అవసరమున్న కార్యాలయాలకు, సిబ్బందికి భవనాలు, క్వార్టర్లు ఉండవు, అక్కరలేని చోట్ల భవనాలు నిర్మిస్తారు, నిర్మించిన భవనాలు వినియోగంలో లేకున్నా పట్టించుకోరు అనేది సర్వసాధారణమైంది. లక్షల రూపాయలు వెచ్చించడమే తప్ప వాటిని వినియోగిస్తున్నారా లేదా, లక్ష్యం నెరవేరుతుందాలేదా, వినియోగించకుంటే కారణాలు ఏమిటి, అక్కరలేకుంటే ఎందుకు నిర్మించారు అనే విషయాలగురించి పాలకులు కానీ, ఉన్నతాధికారులు కానీ ఏమాత్రం పట్టించకునే పరిస్థితే లేదు. నివాసాలకు నిర్మాణాభవనాలు లేక పలువురు ఇబ్బందిపడుతుండగా నిర్మించిన ఇళ్ళలో ఉద్యోగులు చేరకుండా నిరుపయోగమవుతున్న దృశ్యాలు పలుచోట్ల దర్శనమిస్తుంటాయి. అలాంటి ఆత్మకూరు ఫారెస్ట్ కార్యాలయం వద్ద, నెల్లూరుపాళెం వద్ద శిధిలమవుతూ దర్శనమిస్తున్నాయి. 1978లో నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం చెక్‌పోస్ట్ వద్ద 10లక్షల రూపాయల వ్యయంతో క్వార్టర్లు నిర్మించారు. అప్పటి అటవీశాఖ కన్సర్వేటర్ సి.మురళీధరరావు, డిఎఫ్‌వో ఎస్.ఎస్.శ్రీధర్‌ల చేతులమీదుగా ఈ క్వార్టర్లను ప్రారంభించారు. సర్వాంగ సుందరంగా ఈ భవనాలు నిర్మించగా ఒక్కరోజు కూడా ఉద్యోగులు అక్కడ నివాసాలున్న పాపానపోలేదు. అప్పటి అటవీక్షేత్రాధికారి సి.వేణుగోపాల్‌రావు ప్రత్యేకంగా కృషి చేసి ఈ భవనాలను మంజూరు చేయించారు. ఇక ఆత్మకూరు పట్టణంలోని అటవీకార్యాలయంలో కూడా అధికారులకు, సిబ్బందికి క్వార్టర్లు నిర్మించారు. అప్పట్లో అధికారులు మాత్రం ఒకరిద్దరు నివాసాలుండేవారు సిబ్బందిమాత్రం ఇక్కడ నివాసాలున్న దాఖలాలు లేవు. ఏదేమైనా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన క్వార్టర్లు మాత్రం నిరుపయోగమై శిధిలమయ్యా.యి. ఆ భవనాలకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తెచ్చేందుకు ఎవరూ కృషిచేయలేదు. పూర్తిగా శిధిలమై లక్షలాది రూపాయల వ్యయం బూడిదలో పోసిన పన్నీరుచందంగా ఉంది. కనీసం ఆ భవనాలను తొలగించి స్థలాలు చదునుచేసి నూతనంగా క్వార్టర్లు నిర్మించే చర్యలు తీసుకోవడం లేదు. నిర్మిస్తే అక్కడ సిబ్బంది నివాసాలుంటారన్న భరోసా లేనందునే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరి వ్యాఖ్యలు ఎలా ఉన్నా ప్రభుత్వపరంగా ఏదోఒక చర్యలకు దృష్టిసారించాల్సిన అవసరం మాత్రం ఉంది.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం డిగ్రీ,రెండొవ సెమిస్టరు పరిక్షలు ప్రారంభం.

నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్ మే 16.విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం డిగ్రీ,రెండొవ సెమిస్టరు (రెగ్యులం సప్లమెంటరీ) సెమిస్టర్ పరిక్షలు ప్రారంభమయ్యాయి.విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో గురువారం ఉదయం జరిగిన డిగ్రీ రెండొవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 8958 మంది విద్యార్ధులు గాను 8145 మంది విద్యార్ధులు హాజరు కాగా 813 మంది విద్యార్ధులు గైర్హాజరు,అయ్యారు. ప్రతి పరిక్షా కేంద్రంలో ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రకారం కోవిడ్ -19 నిబంధనలను పాటిస్తూ విద్యార్ధులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం జరిగింది. ప్రతి పరీక్షా కేంద్రంలో మాస్కులు ను తప్పనిసరి చేస్తూ భౌతిక దూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహించచడం జరిగిందని పరీక్షల నిర్వాహణాధికారి డా.ఆర్. మధుమతి తెలిపారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## పిడుగులు పడి ఎనిమిది జీవాలు మృతి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్**. ఏ ఎస్ పేట మండలం చౌట భీమవరం పొలాల్లో గురు వారం పిడుగులు పడి 8 జీవాలు మృతి చెందాయని జీవాలయజమానులు తెలిపారు .గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలోని రాజవోలు, గుడిపాడు, చౌట భీమవరం, దుబగుంట తిమ్మానాయుడు పల్లితదితర గ్రామాల్లో భారీ వర్షాలతో పాటు పిడుగులు పడ్డాయి. పొలాల్లోకి వెళ్లిన జీవాలు మేతమేస్తుండగా అకస్మాత్తుగా అకాల వర్షం మొదలైంది. దాంతో జీవాలు ఆ ప్రాంతంలోని పెద్ద మర్రి చెట్టు కిందకు వెళ్లాయి. జీవాల కాపరులు మాత్రం సమీపంలోని వేపచెట్టు కిందకు వెళ్లారు. భారీగా మెరుపులు ఉరుములు భయాందోళనలు కలిగించాయి. ఈ సందర్భంగా మర్రి చెట్టు పై పిడుగు పడటంతో అక్కడున్న జీవాలు కొన్ని పారిపోగా కొన్ని అక్కడికక్కడే పడి మృతి చెందాయని వాటి యజమానులు వాపోయారు. ఆరు మేకలు రెండు గొర్రెలు పిడుగుపాటుకు మృతి చెందాయని తెలిపారు. గ్రామానికి చెందిన దుర్గంపాటి కిష్టయ్య కు చెందిన మూడు మేకలు చిన్నయ్యకు చెందిన రెండు గొర్రెలు ,మేకల హాజరత్ అయ్యా కు చెందిన రెండు మేకలు, కోలమూరి హజరత్ అయ్యా కు చెందిన ఒక గొర్రె ఈ పిడుగుపాటుకు మృతి చెందాయని గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసయ్య తెలిపారు. జీవాలతోపాటు ఆ చెట్టు కిందకే కాపర్లు కూడా వెళ్ళి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని వాపోయారు .ప్రభుత్వం నష్టపోయిన బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులకు నష్టపరిహారం కట్టించాలని సర్పంచ్ లక్ష్మీనరసయ్య గ్రామ నాయకులు, బాధితులు కోరారు.

## స్కూలు ముంగిట ఆందోళనకరంగా సైడుకాలువ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం సమీపంలోని శ్రీచైతన్య స్కూలు ముంగిట రోడ్డుఅంచున సరైన సైడు కాలువలేకపోగా సిమెంటు రోడ్డు కావడంతో ప్రక్కన లోతైన అంచు కాలువగా నీరు వెళుతుండగా ఆందోళనకరంగా కన్పిస్తోంది. రోడ్డుకు అంచుగోడ లేనందున లోతుగా కాలువ ఉండడంతో విద్యార్ధులు ప్రమాదవశాత్తు జారిపడే అవకాశం ఉంది. అదీగాక ఈకాలువలో నీరు సక్రమంగా సాఫీగా వెళ్ళే పరిస్థితి లేనందున నిల్వ ఉంటూ బురదగా దుర్గంధభరితంగా ఉంటోంది. నిత్యం విద్యార్థులు, ఆమార్గాన వెళ్ళే జనాలు ఇబ్బందిపడే పరిస్థితి కన్పిస్తోంది. ఈకాలువ విషయం, అక్కడ పాఠశాల ఎదుట ఆందోళనకర పరిస్థితి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళిపా పట్టించుకోలేదు. పాలకులు తరచూ చూస్తూనే ఉన్నా ఏమాత్రం స్పందించడం లేదు. మరి ఇప్పటికైనా అక్కడి పరిస్థితి గమనించి కాలువ నిర్మించడం, అంచున రక్షణగోడలు నిర్మించడం తదితర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 17 మే 2024

# ఉదయగిరి నియోజకవర్గం

## వెల్లువెత్తిన ఓటరు చైతన్యం

## ఎవరికో విజయం



**వింజమూరు మేజర్ న్యూస్** నియోజకవర్గంలో ఈసారి ఓటర్లు చైతన్యవంతులై ఓటింగ్ శాతం భారీగా పెరిగింది పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి విజయాన్ని అందిస్తుందో అని అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది 2019 తో పోలిస్తే ఈ ఎన్నికల్లో సుమారు రెండున్నర శాతం పెరిగింది 2019లో 79.49% కాగా ఈసారి 83.64%గా నమోదయింది ఈ ఎన్నికల్లో నూతన ఓటర్లు సుమారు 14,000 మంది నమోదు అయినట్లు సమాచారం ఇతర రాష్ట్రాలు జిల్లాలలో వలస జీవనం గడుపుతున్న వారు స్వగ్రామాలకు వచ్చి స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు నియోజకవర్గంలో 8 మండలాలు ఉండగా జలదంకి మండలంలో అత్యధికంగా 85.95% నమోదు కాగా అత్యల్పంగా సీతారాంపురం మండలంలో 36.80% పోలింగ్ నమోదయింది నియోజకవర్గంలో 2,41,6 67 మందిని ఓటర్లు ఉండగా 1,97, 970 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మహిళల కంటే పురుషులు ఎక్కువగా ఓటింగ్లో పాల్గొన్నారు 99 413 మంది పురుషులు కాగా 98, 554 మంది మహిళలు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు

**గుబులు పుట్టిస్తున్న ఓటింగ్ సరళి**

నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో జరిగిన పోలింగ్ సర్వే ప్రధాన పార్టీలైన తెలుగుదేశం పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తులకు గూగుల్ పుట్టిస్తోంది ఓటర్ ఎటువైపు మొగ్గు చూపారో అంతుపట్టక మల్లగుల్లాలు పడుతున్నారు పోలింగ్ కేంద్రాల వారిగా కూడికలు తీసివేతలు చేస్తూ తమ అంచనాలను లెక్క వేసుకుంటున్నారు కొన్ని మండలాల్లో తెలుగుదేశంకు మరికొన్ని మండలాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంది అభ్యర్థుల అంచనాలు తగ్గట్లుగా ఓటర్లు తమ వైపు ఆసక్తి చూపారా లేదా అని చెబుతున్నారు

**మండలాల వారీగా పోలైన ఓటింగ్ శాతం**

ఉదయగిరి 83.64 సీతారాంపురం 76.80 దుత్తలూరు 80.35 వరికుంటపాడు 85.54 వింజమూరు 78 పాయింట్ 2 0 కలిగిరి 83.34 కొండాపురం 82.26 జలదంకి 85.95% నమోదైనట్లు అధికారుల సమాచారం

## రైల్వే అండర్ ప్రాస్ బ్రిడ్జిల ద్వారా ప్రయాణం చేయకండి.

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో గురువారం నాడు కురిసిన అకాల వర్షానికి నాయుడుపేట మున్సిపల్ పరిధిలో గల రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ ల నందు వాహనాలు మరియు ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయము ఏర్పడింది. నీటిని తొలగింపు చర్యల్లో మోటార్ మోరయించడం తో మార్గమంతా నీటితో నిండిపోయింది. రైల్వే డిపార్ట్మెంట్ వారి సమన్వయముతో యుద్ధ ప్రాతిపదికన నీటి తొలగింపు చర్యలను మునిసిపల్ కమీషనర్ ఎం జనార్దన్ రెడ్డి మరియు మునిసిపల్ సిబ్బంది చేపడుతున్నారు. కావున ప్రజలు, వాహనదారులు గమనించి వేరొక మార్గం ద్వారా రాకపోకలు సాగించాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి కోరారు.

# చిన్నారుల బంగారు భవితయే లక్ష్యంగా శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ







## ఈనెల 30 నుంచి నవోదయ తరగతులు ప్రారంభం

**వింజమూరు మేజర్ న్యూస్**చిన్నారుల బంగారు భవిష్యత్తు లక్ష్యంగా బాటలు వేయాలన్న ఉద్దేశంతో వింజమూరులోని గాయత్రి నగర్ నందు ఏర్పాటు చేసి యున్న శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ సురేంద్ర రాజు రెండవ బ్రాంచ్ గా నవోదయ శిక్షణ తరగతులను ప్రారంభానికి శ్రీకారం చుట్టారు ఈనెల 30 తేదీ నుండి నవోదయ తరగతులు ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు వింజమూరు నందు ఈ పరిసర ప్రాంతాలలో ఎక్కడా లేనటువంటి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే చిన్నారులకు బంగారు భవితకు బాటలు వేసేందుకు కృషి చేస్తున్నారు అందులో భాగంగానే వింజమూరులో గత రెండు సంవత్సరాలకు పూర్వం బ్రాంచి 1 పేరుతో ఇంజనీరింగ్ లో విద్యార్థులకు ఇంజనీరింగ్ లో ప్రవేశం కల్పించేందుకు ఎంసెట్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించి మొట్టమొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించి కార్పొరేట్ స్థాయిలో ఉన్న శిక్షణ కేంద్రాలలోమొట్టమొదటిగా పేరు తెచ్చుకున్నారు జిల్లా కేంద్రాల్లో ఉన్నశిక్షణా కేంద్రాల్లో కంటే కూడా మెరుగైనటువంటి ఫలితాలను పొంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆర్థికంగా నష్టపోకుండా మెరుగైన విద్యను ఇక్కడే అందించి వారి జీవితాలకు బంగారు భవిష్యత్తును అందించేందుకుఎల్లప్పుడూ మా సంస్థ కృషి చేస్తుందని ఆయన తెలిపారు సాధారణంగా పట్టణాల పేరుతో కార్పోరేట్ సంస్థలుగా చెప్పుకుంటూ వేలాదిగా ఫీజులు వసూలు చేసుకుంటూ ఉన్నటువంటి సందర్భాలలో అతి తక్కువ ఫీజులతో మెరుగైన శిక్షణ అందించి కార్పోరేట్ సంస్థలతో పోటీపడుతూ అత్యుత్తమ ఫలితాలను అందిస్తూ యూనివర్సిటీ క్యాంపస్లో సీట్లను సాధిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా కొండంత నీడగా నిలిచినటువంటి సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇంజనీరింగ్ శిక్షణలో 110 మంది విద్యార్థులకు 104 మంది అత్యుత్తమ ఫలితాలను సాధించి అగ్ర గామిగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లను సాధించారు అంతేకాకుండా పదిమంది విద్యార్థులు యూనివర్సిటీ క్యాంపస్ లో సీట్లను పొంది ఉత్తమ విద్యార్జన చేస్తున్నారు అలాగే రెండవ బ్యాచ్ గా సుమారు 124 మంది ప్రస్తుతం శిక్షణ పొంది ఉన్నారు వీరు త్వరలో రాబోయే ఎంసెట్ పరీక్షకు సిద్ధంగా ఉన్నారు వారితో పాటుగా కేంద్ర ప్రభుత్వ సంస్థలలో చిన్నారుల విద్యాభ్యాసం కొనసాగించేందుకు వీలుగా నవోదయ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేసే విధంగా శిక్షణ తరగతులను ఈనెల 30వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇప్పటికే విద్యార్థులు అడ్మిషన్లు పొందారని ఆసక్తి కలిగిన వారు ఉన్నట్లయితే వారు కూడా అడ్మిషన్లు తీసుకోగలరు అని ఆయన తెలిపారు నవోదయ శిక్షణ తరగతులలో శిక్షణ పొంది జవహర్ నవోదయ పాఠశాలలో సీటును సాధించినట్లయితే వారి జీవితం బంగారు మయంగా ఉంటుందని అందుకే గ్రామీణ ప్రాంత విద్యార్థుల యొక్క జీవితాలను బాగుపరిచేందుకే సుబ్రహ్మణ్య ఎడ్యుకేషన్ అకాడమీ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా ఆయన న్యూస్ తో మాట్లాడుతూ మా సంస్థ ఎల్లప్పుడూ లాభార్జన ధ్యేయంగా కాకుండా విద్యార్థులు యొక్క భవిష్యత్తు లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు భవిష్యత్తులో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు మరింత చేరువుగా చేరేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# లయన్స్ క్లబ్ అద్వర్యం లో పేదలకుఅన్నదానం.



**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణం లోని లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ వారి అద్వర్యం లో స్థానిక బస్టాండ్ లో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు సుబ్రమణ్యం రెడ్డి దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆదిశేషా రెడ్డి ,కార్యదర్శి శ్రీనివాస జెట్టి,కోశాధికారి అప్పారావు సారధ్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆదిశేష రెడ్డి మాట్లాడుతూ పేదలకు అన్నదానం ద్వారా కడుపు నింపడం ఎంతో ఉత్తమమైన సేవా కార్యక్రమం అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఆనందకరమైన సందర్భాలలో పేదల అవసరాలను గమనించి సేవ చేయాలని కోరారు.

# వుడ్ హౌస్ పేట వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం







**సంగం(మేజర్ న్యూస్):**సంగం మండలం వుడ్ హౌస్ పేట వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది .ఆగి ఉన్న లారీని వెనకవైపు నుండి బైకు ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే టోల్ ప్లాజా అంబులెన్స్ ద్వారా బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాల తరలించారు. హాస్పిటల్ కి తరలించే మార్గమధ్యంలో అతను మృతి చెందాడు. మృతుడు మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన వెంకటేష్ గా పోలీసులు గుర్తించారు. అదేవిధంగా దువ్వూరు వద్ద మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో కారు ఢీ కొట్టుకున్న సంఘటన లో ఆటో లో ఉన్న మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ లో బుచ్చిరెడ్డి పాలెం వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై నాగార్జున రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కావలి నియోజకవర్గం

## కావ్యాన్ని అభినందించిన 23 వార్డ్ నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 23వ వార్డు వాలంటీర్లు నాయకులు కలిసి ఎన్డీఏ ఉమ్మడి కావలి నియోజకవర్గం అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని కలిసి ఆయనకి ముందుగా అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి పూలదండలతో సత్కరించారు. అనంతరం కావ్య మాట్లాడుతూ, కావలి నియోజకవర్గ ప్రజలను ఎన్నటికీ మరువనని శ్రమ వచ్చి ఎండనక క్యూలో నిలబడి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రతి కుటుంబానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నాపై అసత్య ఆరోపణలు చేస్తే పరువు నష్టం వేస్తా -నున్న మురళి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ 28వ వార్డులో సోషల్ మీడియాలో ఒక వార్త చక్రంలో కొడుతుంది 28 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నున్న మురళి మాట్లాడుతూ ఎలక్షన్ అయిపోయినప్పటికీ కూడా ఓటర్ల దగ్గర తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదని ఓటర్లని మేము పంచిన డబ్బులు ఇవ్వాలిఅని అడుగుతున్నట్లు చరవాణి సంభాషణ ను కొంతమంది రికార్డ్ చేసి నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అసలు నేను వారి దగ్గరికి వెళ్లి డబ్బులు అడగడం కానీ లేక చరవాణిలో మాట్లాడడం కానీ లేదని ఇది నాకు నా కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు తీసుకురావడానికి కొంతమంది కావాలనే బురద చల్లుతున్నారని, కొంతమంది పాత్రికేయులు కావాలని ఈఫేక్ రికార్డుని ట్రోల్ చేస్తున్నారని ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. 30 సంవత్సరాలుగా వార్డులో నేను ప్రజలకు సేవ చేస్తున్నానని రాజకీయాల్లో కూడా ఉన్నానని మా అన్న నున్న వెంకట్రావు రెండుసార్లు కౌన్సిలర్గా తన వదిన రెండుసార్లు మున్సిపల్ కౌన్సిల్ గా పనిచేసి వార్డు ప్రజలకు ఎన్నో సేవలు అందించామని వారు తెలిపారు. ఇప్పటివరకు ఎటువంటి మచ్చలేదని కేవలం పార్టీ మారానని అక్కస్తో ఇన్ ఫార్మల్ గా మారిన క్రాంతి నాకు తెలియకుండా రికార్డ్ చేసి తన పరువు పోగొట్టేందుకు గురి చేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రాంతి అనే వ్యక్తిని గుర్తించి కావలి పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

# వాణిజ్య కేంద్రాల్లో కార్పొరేషన్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి

### - ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**కమిషనర్ కాస్ మర్మత్, ఐ. ఏ.యస్., ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో ఉన్న వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో కార్పొరేషన్ సూచించిన నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. స్థానిక ఎన్.జి.ఓ కాలనీ 21/3 సచివాలయం పరిధిలోని శ్రీ సాయి నిషిత క్యాటరింగ్ సెంటర్ ను డాక్టర్ గురువారం తనిఖీ చేశారు. ట్రేడ్ లైసెన్స్, ఎన్. ఓ.సి సెర్టిఫికెట్, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను ప్రాంగణంలో పరిశీలించి మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. వంటశాలలో తగినంత గాలి, వెలుతురు ప్రసరించేలా, అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సూచించారు. వంట చేసే సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఆరోగ్యవంతులై ఉండాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా పొంది ఉండాలని సూచించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు నగర పాలక సంస్థ సూచించిన అన్ని నిబంధనలను వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘించినట్లయితే లైసెన్సులు రద్దు చేస్తామని డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు.

**స్పెషల్ డ్రైవ్ ద్వారా డ్రైను కాలువల పూడికతీత**

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో భాగంగా అన్ని డివిజన్లలో డ్రైను కాలువల పూడికతీతకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పనులను పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు. స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న 11 వ డివిజన్ రాయపు పాలెం ప్రాంతంలో పూడికతీత పనులను డాక్టర్ గురువారం పర్యవేక్షించారు. మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు వేయడం వల్ల పారుదలకు అంతరాయం కలిగి దుర్వాసన వ్యాపిస్తుందని తెలిపారు. అపరిశుభ్ర వాతావరణం దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుందని, వివిధ అంటు రోగాలకు కారణమవుతుందని డాక్టర్ వివరించారు. పూడికతీత పూర్తయిన వెంటనే సిల్ట్ మురుగు మొత్తాన్ని వాహనాల ద్వారా తరలించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.
పూడికతీత పనులను అన్ని డివిజనుల్లో నిరంతరం పర్యవేక్షించేలా సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసామని డాక్టర్ తెలియజేసారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయరాదని, నగర పాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని డాక్టర్ వెంకట రమణ సూచించారు.

# జీ తెలుగులో 19వ వార్షికోత్సవ జీ మహోత్సవ వేడుకలు

**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :** తెలుగు టెలివిజన్ పరిశ్రమలో ప్రేక్షకులకు వినోదం పంచుతూ అగ్రగామిగా నిలుస్తున్న ఛానళ్లలో ఒకటి జీ తెలుగు. ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కథనాలతో సాగుతున్న సీరియల్స్తో పాటు భిన్నమైన కాన్సెప్ట్తో రూపొందుతున్న రియాలిటీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు ఎనలేని వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు టెలివిజన్ చరిత్రలో నూతన ఒరవడి సృష్టిస్తూ విజయపథంలో సాగుతున్న జీ తెలుగు19వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే!తెలుగు ప్రేక్షకుల నుంచి అశేష ఆదరణ పొందుతూ విజయపథాన కొనసాగుతున్న జీ తెలుగు 19వ వార్షికోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారు. జీ తెలుగు 19 ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సరదాగా సాగిన ఈవేడుకలో జూనియర్-సీనియర్ల మధ్య జరిగిన పోటీ ఆద్యంతం అలరిస్తుంది. సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారు. ఈ ఇద్దరి గ్రాండ్ ఎంట్రీతో ఘనంగా మొదలైన పోటీడ్రామా జూనియర్స్ అంత్యాక్షరి స్కిట్, 1980, 1990 దశకాల్లోని హీరో హీరోయిన్ల గెటప్లతో సాగిన ప్రదర్శనలతో ఆసక్తికరంగా సాగింది. టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ సర్ప్రైజ్ ఎంట్రీ జూనియర్ టీమ్లో మరింత ఉత్సాహం నింపింది. ఈవేదికపైహా హాడ్రామా జూనియర్స్ పిల్లల అద్భుత ప్రదర్శనతో కె.విశ్వనాథ్, చంద్రమోహన్, శరత్ బాబు వంటి తెలుగు సినిమా దిగ్గజ కళాకారులకు నివాళులు అర్పించారు. అనంతరం నటి జయప్రద, రమ్యకృష్ణ వారితో తమ వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకోవడంతో పాటు సినీపరిశ్రమలో వారు పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు.సరదా సాయంకాలాన్ని మరింత వినోదంగా మారుస్తూ జూనియర్స్, సీనియర్స్ బృందం తల్లీ కొడుకులు, అక్కా చెల్లెళ్ల బంధాలను ప్రతిబింబించే అద్భుత ప్రదర్శనతో అలరించారు. రమ్యకృష్ణ నటించిన పాపులర్ చిత్రం అమ్మోరును జూనియర్ టీం రీక్రియేట్చేసింది. యష్మి, ఇతర జూనియర్ టీం సభ్యులు రమ్యకృష్ణ జీవిత ప్రయాణాన్ని వర్ణించే ప్రదర్శనతో అబ్బురపరిచారు. 80, 90, వర్తమానాల్లో ఆల్ టైమ్ ఫేవరెట్హిట్స్ అయిన ప్రముఖ జీ తెలుగు షో సరిగమపలోని పాటలను సీనియర్లు, జూనియర్లు ఆలపించారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం పాత, కొత్త, గతం, వర్తమానాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. ఈ వేడుక జీ తెలుగు 19 సవంవత్సరాల విజయవంతమైన ప్రయాణానికి ప్రతీకగా నిలిచింది.

## ఈవీఎంలను భద్రపరిచిన ... స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఎస్పీ హరీఫ్

### -24 గంటలు కేంద్ర బలగాలతో బందోబస్తు

### - సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలను జిల్లా ఎస్పీ కె అరిఫ్ హఫీజ్ స్వయంగా పరిశీలించారు. 24 గంటలు కేంద్ర బలగాలతో ప్రత్యేకంగా ఉంచడం జరుగుతుందన్నారు. పటిష్టమైన మూడంచెల భద్రత నడుమ బ్యాలట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ తో పాటు ప్రతి స్ట్రాంగ్ రూమ్, పరిసరాలలో సిసిటివి కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచామని,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.కౌంటింగ్ పక్రియ పూర్తయ్యేవరకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ గార్డ్ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట రూరల్ డి.ఎస్.పి వీరాంజ నేయ రెడ్డి, సీఐలు రామకృష్ణారెడ్డి, మారుతి కృష్ణ, ఏఆర్ పోలీసులు ఉన్నారు.

## కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా కీలపట్లలోని శ్రీ కోనేటిరాయస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు బుధవారం సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చలువపందిళ్లు ఏర్పాటుచేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర పాల్గొన్నారు.

మే 16న ధ్వజారోహణం :

మే 16వ తేదీ గురువారం ఉదయం 9 నుంచి 8.40 గంటల మధ్య మిథున లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, సూపరింటెండెంట్ చంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర పాల్గొన్నారు.ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. ఉత్సవాల్లో భాగంగా మే 20వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ .500/- చెల్లించి ఇద్దరు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. మే 25వ తేదీ సాయంత్రం 4 గంటలకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

### పొదలకూరులో జిల్లాస్థాయి ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్



**పొదలకూరు మేజర్ న్యూస్**..పొదలకూరు పట్టణంలోని సంగం రోడ్డలో తెలుగు గంగ కాలనీ వద్ద గల మైదానంలో ఫ్రెండ్స్ క్రికెట్ వారీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం రోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా మొదటి బహుమతి ప్రదాత పలుకూరు మురళి రెడ్డి, ద్వితీయ బహుమతి ప్రదాత (లేట్) వేడిచర్ల లీలావతి కుమారుడు వెడిచర్ల మురళి పాల్గొన్నారు .అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులకు పలు సూచనలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా క్రీడ స్ఫూర్తితో ఆడాలని, ఆటలో గెలుపు ,ఓటములు సహజమని ఎటువంటి గొడవలు లేకుండా క్రీడస్ఫూర్తితోముందుకు వెళ్లాలని సూచించారు. గత 16 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా వేసవి కాలంలో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నటువంటి ఆర్గనైజర్ మన్నవరపు రవికుమార్ ను అభినందించారు ఆర్గనైజర్ రవికుమార్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి మొదట బహుమతి 20 వేల రూపాయలు రెండవ బహుమతి పదివేల రూపాయలు అలాగే బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ మరియు బెస్ట్ ఆల్ రౌండర్లకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు.

### అంగన్‌వాడీభవనాల నిర్మాణాలకు మోక్షంలేదా...



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో నిధులకొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, పూర్తియిన భవనాలు వివిద కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం అనాదిగా ఆనవాయితీగా ఉంది. మండలంలోని నువ్వురుపాడు అరుందతీయకాలనీలో గత నాలుగేళ్లుగా ముళ్ళచెట్ల మధ్య ఒక అర్ధాంతరనిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వురుపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, నాగులపాడు,చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదేమాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి 7లక్షల రూపాయలవంతున మంజూరు కాగా శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబుతుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9సంవత్సరాలుగా ఆర్అండ్‌బి అతిధిగృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాలభవనాల నిర్మాణాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతానుపల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12సంవత్సరాలుగా శ్లాబ్‌లెవల్‌లో దర్శినమిస్తోంది. ఈవిషయమై అధికారులతో మేజర్‌న్యూస్ మాట్లాడగా ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేవామని తెలుపగా తమవంతుగా ఏయి ద్వారా ఏఏ భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : పోర్టు సిఐ వెంకటరెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం చింతోపు గ్రామంలో గురువారం కృష్ణపట్నం పోర్టు సిఐ కే వెంకటరెడ్డి ఎస్సై జంపాని కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇటీవల ఎన్నికలు సజావుగా జరగడంలో సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన మరుసటి రోజు గ్రామంలో జరిగిన స్వల్ప సంఘటనలు తమ దృష్టికి రావడంతో సకాలంలో స్పందించి బాధ్యులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో గొడవలు నివారించేందుకు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. ఇటువంటి సంఘటనలు మండలంలో జరగకుండా పోలీస్ పరంగా అన్ని చర్యలు పటిష్టంగా తీసుకుంటున్నట్లు తెలిపారు.గొడవల కారణంగా భవిష్యత్తు నాశనమవుతుందని ముఖ్యంగా యువత ఇది దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. 144 సెక్షన్ అమల్లో ఉందని గుర్తు చేశారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరుకు పట్టణశోభ తలపించేదెన్నటికో......





### -అన్నీఉన్నా.... అల్లుడినోట్లో శనిచందం

### - అటు వక్ఫ్, ఇటు ఎండోమెంట్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అనాదిగా పట్టణం.... నాడు తాలూకా, సమితి , నియోజకవర్గ కేంద్రం.... నేడు మున్సిపాలిటీ, రెవిన్యూ డివిజన్..... మెయిన్‌రోడ్డు విశాలంగా విస్తరించారు..... మంచి భవనాలు నిర్మించారు..... మంచి విద్యా,వైద్య సదుపాయాలు సమకూర్చి ఆకర్షణీయంగా భవనాలు నిర్మించారు..... నాగ్నరికత మారింది...... వ్యాపారసంస్థలు ఆధునీకరిస్తున్నారు...... మెయిన్‌రోడ్డు మధ్యలో డివైడర్లు.... సెంట్రల్‌లైటింగ్.......అన్ని శాఖల కార్యాలయాలు, జిల్లా ప్రభుత్వ వైద్యశాల..... అయితే అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శనిచందంగా ఎక్కడ చూసినా పట్టణ శోభ సంతరించుకోలేదు. మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా వక్ఫ్‌స్థలాలు, ఎండోమెంట్ స్థలాలు కావడంతో దుకాణాలను ఆకర్షణీయంగా, షోరూమ్‌లుగా ఏర్పాటు చేసే పరిస్తితి లేదు. డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదు. పంటకాలువలు పూడిపోయి మురుగ్నుకాలువల్లాగా దర్శనమిస్తుంటాయి. రోడ్లమీద పందులు, గోవులు, మేకలు, కుక్కలు సంచరిస్తుంటాయి. నివాసాల మధ్య కోతుల బెడద తీవ్రంగా ఉంది. పట్టణమధ్యలో ఒక తిప్ప, ఆ తిప్పపైనే పలు కార్యాలయాలు, అక్కడే నివాసగృహాలు, పట్టణాన్ని వెలుపలనుండి చూస్తే ఆకర్షణీయంగా, రాత్రివేళ లైటింగ్ శోభాయమానం కన్పిస్తుంటుంది. లోపలికి వస్తే ఆ తిప్ప బాగ్నుండదు, పట్టణ మెయిన్‌రోడ్డు పట్టణశోభ సంతరించుకున్నట్లుగా కానరాదు. మార్కెట్లు నిర్మించినా ఇంకా వ్యాపారాలు అక్కడక్కడా దర్శనమిస్తుంటాయి. మాంసం దుకాణాలున్న మెయిన్‌రోడ్డుపై దుర్గంధభరితంగా ఉంటుంది. కాలువల్లో పందులు దొర్లాడుతూ రొచ్చురొచ్చుగా చేస్తుంటయి., గోమాతలు నడిరోడ్డుపై ఉంటాయి. పసిపిల్లలను తరుముతుంటాయి. పెన్నానదిపై 67కోట్ల రూపాయలతో ఆత్మకూరుకు అనుసంధానంగా పెద్ద వంతెన నిర్మించారు. గ్నతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగా ఉన్న సమయంలో వేలాదికోట్ల రూపాయలు నిధులు సాధించి రోడ్లు, వంతెనలు, విద్యా,వైద్యసంస్థలు, వాటికి భవనాలు తదితరాలను సాధించారు. 25నెలల క్రితం అప్పటి రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆత్మకూరు చెరువువద్ద ఒక పార్కు, ట్యాంక్‌బండ్ తదితరాలకు శ్రీకారం చుట్టారు .అయితే ఆయన గ్నత ఫిబ్రవరిలో హఠాన్మరణం పొందడంతో ఆ ప్రతిపాదనలు కార్యరూపందాల్చే పరిస్థితి కానరావడం లేదు. మిగ్నతా నగ్నరాల్లాగా మెయిన్‌రోడ్డుపై షోరూమ్‌లు, హోటళ్ళు తదితరాలుంటేనే ఆకర్షణీయంగా ఉంటుంది. కానీ వక్ఫ్, ఎండోమెంట్ స్థలాల వలన ఆత్మకూరులో అలాంటి పరిస్థితి లేదు. కొన్ని చిన్న పట్టణాల్లో కూడా దుకాణాలు చూసి అందులో వస్తువులపట్ల పలువురు ఆకర్షితులవుతుంటారు. కానీ ఆత్మకూరులో మెయిన్‌రోడ్డుపై అలాంటి దుకాణాలు ఉండకపోగా ఫోన్‌ల దుకాణాలు చిన్నపాటి బంకుల్లాగా ఉంటుంటాయి. టిఫిన్‌కు హోటళ్ళు కాకుండా తోపుడుబండ్ల వ్యాపారం సాగిస్తుంటారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి వక్ఫ్,ఎండోమెంటు స్థలాలు కొంతమేరకు దుకాణాల ఏర్పాటుకు ఇచ్చేలా యత్నిస్తే కొంతమేరకు పట్టణశోభ సంతరించుకుంటుందని, అదీగాక పట్టణం పరిసరాల్లో అనేక మంది వ్యాపారులు, ఉద్యోగ్నులు పంటపొలాలను కొనుగోలు చేసి భవనాలు అధునాతనంగా నిర్మించుకున్నారు. ఆ భవనాల మధ్య రోడ్లు, డ్రైనేజి చూస్తే దయనీయంగా ఉంటుంది. ఆ భవనాల మధ్య రోడ్లు, సైడుకాలువలు నిర్మించేందుకు సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది. ఇతర ప్రాంతాల వారికి ఇది పట్టణంగా కన్పిస్తుందని పలువురి అభిప్రాయంగా ఉంది. ఇతర ప్రాంతాల వారు ఆత్మకూరు పట్టణంనే తలపించడం లేదన్న వ్యాఖ్యలు తప్పుతాయి. మరి అలాంటి ప్రయత్నాలు జరుగ్నుతాయేమో చూడాల్సి ఉంది.

## రక్షణకరువైన ఐసిడిఎస్ కార్యాలయం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ కార్యాలయ భవనాలకు రక్షణ కరువైంది. అక్కడ పనిచేసే వారికి అసౌకర్యంగా ఉంటోంది. నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం వద్ద ఐసిడిఎస్ కార్యాలయ పక్కాభవనాలను నిర్మించి గత ఏడాది ప్రారంభించారు. సిడిపివో ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది అక్కడ విధులు నిర్వహిస్తుంటారు. తరచూ ఈప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశాలు నిర్వహిస్తుంటారు.అయితే ఈభవనాలకు చుట్టూరా ప్రహరీగోడ నిర్మించనందున నిత్యం పశువులు, గొర్రెలు, మేకలు విచ్చలవిడిగా సంచరిస్తుంటాయి. చుట్టూరా కంపచెట్లు ఉండడం, ప్రహరీలేనందున విషజంతువుల సంచారం కూడా ఉంటుంది. ఆవరణ చదునులేక, కనీసం అనుసంధాన రహదారిని పటిష్టంగా నిర్మించనందున ఇబ్బందికరంగా ఉంటోంది. ఉన్నతాధికారులు ఈపరిస్థితిని గమనించి వెంటనే ఈకార్యాలయ భవనాలకు ప్రహరీగోడ నిర్మించాల్సిన అవసరం, ఆవరణ చదునుచేసి, అనుసంధానరహదారిని చక్కబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## శ్రీకాళహస్తి మహత్యం గ్రంథావిష్కరణకు ఆహ్వానం

**శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి, శ్రీకాళహస్తి ధార్మిక సంస్థ ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవ రాయలు ఆస్థానంలో అష్టదిగ్గజ కవులలో ఒకరైన దూర్జటి కవి మనిమనమడు లింగరాజు కవి విరచితమైన తాళపత్ర లిఖిత పెద్దకాళహస్తి మహత్యంను ప్రప్రథమంగా పరిష్కరించి ప్రచురించి ఈనెల 19వతేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం కైకాలవారి సత్రంలో పుస్తకావిష్కరణ గావించుటకు సంస్థ పెద్దలు నిశ్చయించడం జరిగింది. కార్యక్రమంనకు మిమ్ములను ముఖ్య ప్రత్యేక అతిథులుగా నిర్ణయించి ఆహ్వానం పలుకుతున్నాము. మా ఈ ఆహ్వానం మా వ్యక్తిగత ఆహ్వానంగా మన్నించి మీరు దయతో సదరు కార్యక్రమంనకు విచ్చేసి కార్యక్రమం శోభకృతం చేయగలరని సింగరాజు ప్రకాశం శాస్త్రి, గౌరవాధ్యక్షులు అట్ల పురుషోత్తం గౌడ్, అధ్యక్షులు బి.వెంకయ్య, ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో కోరారు.

## బీసీజీ టీకాలతో క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బీసీజీ టీకాలు వేయించుకొని క్షయ వ్యాధిని నిర్మూలిదామని వైద్యాధికారిని పూజ అన్నారు. క్షయవ్యాధి రాకుండా, క్షయ వ్యాధి వచ్చి నయం అయిన వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబసభ్యులకు, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, పొగతాగే అలవాటు ఉన్న వారికి, 60 సంవత్సరాల పైబడి బిపి లేని వారికి, ప్రతి గురువారం, ఎమ్మెల్ పీహెచ్‌ఈఓలు, ఏఎన్ఎం, ఆశాలు బీసీజీ టీకా వేయడం జరుగుతుందన్నారు ప్రజలందరూ బీసీజీ టీకా వేసుకొని, క్షయ వ్యాధి రాకుండా నివారించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లద్దిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్, నవీన్ చౌడేపల్లి లద్దిగం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్.వాణికి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధన విద్యార్థిని ఎస్.వాణి కుమారికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె ఆ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ కె.ఉషారాణి మార్గదర్శకంలో "హైబ్రిడ్ సాఫ్ట్ కంప్యూటింగ్ టెక్నిక్ విత్ డీప్ ఫీచర్ ఎక్స్ట్రాక్షన్ టు ప్రెడిక్ట్ బ్రెస్ట్ క్యాన్సర్ యూజింగ్ మామోగ్రఫీ ఇమేజెస్" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. దీనికి ఎస్ వాణి కమారికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్.సంధ్యాకుమారికి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ కంప్యూటర్ సైన్స్‌విభాగం పరిశోధన విద్యార్థిని ఎస్.సంధ్యా కుమారికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె ఆ విభాగం ఆచార్యులు రిటైర్డ్ ప్రొఫెసర్ కె.సంధ్యారాణి మార్గదర్శకం లో ' ఎఫిషియెంట్ క్లాసిఫికేషన్ మోడల్స్ టు ఐడెంటిఫై ఫీటల్ ఆర్గాన్స్‌ఫ్రం అల్ట్రాసౌండ్ డాప్లర్ స్కాన్ ఇమేజెస్ యూసింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. దీనికి ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దేవి ప్రకాష్-నాగమణి దంపతులకు ఘనసత్కారం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంఘం కార్యదర్శి దేవి ప్రకాష్-నాగమణి (ధర్మవరం శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల అధినేత)వరదయ్యపాలెం విచ్చేశారు. ఆయనను రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు-తేజశ్రీ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర దేవాంగ సంఘం అభివృద్ధి, సంక్షేమం విషయాలపట్ల చర్చించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు చీఫ్ మేనేజర్ బొప్పన మోహన మురళీ,వైస్ సర్పంచ్ బొప్పన చంద్రబాబు, గ్రామ యజమాని కల్లూరు మోహన్, పీవీ రమేష్, జాతీయ దేవాంగ నాయకులు గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అలిపిరి వద్ద ప్రమాదం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల నుండి తిరుపతికి తిరుగు ప్రయాణంలో ఘటన. ఒక్కసారిగా కారులో చెలరేగిన మంటలు, షాట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు, అప్రమత్తమైన కారు డ్రైవర్. కారులో నుండి దిగి పరుగులు తీసిన భక్తులు. సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది. మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది.



## అధికార మార్పిడి తప్పదు

**- దేశంలోనూ అదే పరిస్థితి**

**- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏపీలో అధికార మార్పిడి తప్పదు. దేశంలోనూ ఇదే పరిస్థితి. పాలకుల విధానాలతో విసుగెత్తిన జనం... తమ అభిప్రాయం ఓటు రూపంలో చూపటానికి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం బాగా పెరిగింది. ఏపీలో జగన్ ఓటమి ఖాయం. జగన్ ది మొదటి నుంచి ప్రతికూల దృక్పథమే. ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చడం... రివర్స్ టెండరింగ్‌కు వెళ్లడం. ఇందుకు నిదర్శనం. కేంద్రంలో బీజేపీకి పరాభవం తప్పదు. ఉత్తరభారతదేశంలో బీజేపీకి ఎదురు దెబ్బ తగులుతోంది. అందుకే దక్షిణాదిపై వారు దృష్టి సారించారు. మోదీ చేతిలో కేంద్ర ఎన్నికల కమిషను కీలు బొమ్మగా మారింది. ఆయన చెప్పినట్లు నిర్ణయాలు తీసుకుంటోందని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీకి అనుకూలంగా ఎన్నికలు జరిగే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందన్నారు. అందుకే వారణాసి ప్రాంతంలో చివరి విడత ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసిందని నారాయణ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఉత్తర భారతంలో ఎన్డీయే కూటమి 40 నుంచి 45శాతం సీట్లు కోల్పోతుందన్నారు. ఢిల్లీలో ఒక్క సీటు కూడా బీజేపీకి రాదన్నారు. యూపీ, గుజరాత్‌లో కూడా బీజేపీకి సీట్లు తగ్గుతాయన్నారు. మహారాష్ట్రలోనూ అదే పరిస్థితి అన్నారు. అందుకే వారు దక్షిణ భారతంపై దృష్టి పెట్టారన్నారు. ఓటమి భయంతో మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. బీజేపీ ఆత్మరక్షణ విధానం మనకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఓటమి భయంతోనే మోదీ ప్రభుత్వం సీఏఏ కింద ఇటీవల 16మంది పౌరసత్వం ఇచ్చారని నారాయణ చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మళ్లీ ప్రమాణ స్వీకారం చేసే ప్రసక్తే లేదన్నారు. దాని ప్రభావం ఇతర రాష్ట్రాలపై పడే అవకాశం ఉందని నారాయణ అభిప్రాయపడ్డారు. మోదీ విధానాలతో విసుగెత్తిన జనం ఆయన్ను ఓడించడానికి కంకణం కట్టుకున్నారని, అందుకు దేశ వ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. మోదీకి ఆస్తులు లేవని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. అదానీ ఆస్తులు మొత్తం మోదీవేనని నారాయణ ఎద్దేవా చేశారు. మోదీ హయాంలోనే రూ.16లక్షల కోట్లు అప్పు ఎగ్గొట్టి దేశం విడిచి పారిపోయారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో ఎవరూ దేశం విడిచి పోలేదని,అప్పు ఎగ్గొట్టిన వారందరూ జైలుకు పోయారని ఆయన గుర్తు చేశారు. దేశంలో డ్రగ్స్ వ్యాపారానికి ప్రధాన కారకులు అదానీ అని నారాయణ ఆరోపించారు. భారతదేశానికి మంచి శుభపరిణామం వస్తుందని... కేరళలో బీజేపీకి ఓట్లు రావచ్చునోమో కానీ సీట్లు రావన్నారు. కర్ణాటకలో ఉన్న సీట్లు పోతాయన్నారు. ఏపీలో టీడీపీ దయ వలన ఒకటో రెండో సీట్లు రావచ్చన్నారు. ఇక ఏపీలో జగన్ ఐదేళ్ల పాటు మోదీని పల్లకీలో మోశారన్నారు. అందుకే మోదీ మొదట్లో చిలుకలూరిపేట సభలో జగన్ ను విమర్శించలేదన్నారు. జగన్ ఓటమి ఖాయం కావడంతో రెండవ దఫా పర్యటనలో మోదీ విమర్శించడం మొదలు పెట్టారన్నారు. ఏపీలో ల్యాండ్, వైన్, శ్యాండ్ ఇలా ఎన్నో అక్రమాలకు పాల్పడిన జగన్‌ను వెంటనే అరెస్టు చేయా లని నారాయణ డిమాండు చేశారు. మోదీవి అన్నీ నాటకాలే అన్నారు. ఇక బటన్ నొక్కి నొక్కి చివరకు జగన్ అధికారం కోల్పోతున్నాడన్నారు. ప్రతికూల ఆలోచన విధానంతోనే జగన్ ఓటమి పాలవుతున్నారన్నారు. ఎన్నికల తరువాత వ్యక్తిగత ద్వేషాలు అవసరం లేదని నారాయణ హితవు పలికారు.

## డెంగ్యూ నివారణకు కృషి చేద్దాం

**పెళ్లకూరు చెంబేడు పీహెచ్‌సీలో డెంగీ నివారణపై ర్యాలీ**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉమ, చెంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం జాతీయ డెంగ్యూ నివారణ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల ముందు మురుగు నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పగటిపూట కుట్టే దోమవల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వాలంటీర్స్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు చేయూతగా ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ ఉభర్తే సీతారే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు చేయూతను అందించే దిశగా ప్రపంచ వ్యాప్తంగా డక్టైల్ ఐరన్ పైపులు, ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం ఉభర్తే సీతారే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉభర్తే సీతారే కార్యక్రమంలో భాగంగా పాఠశాల, జూనియర్ కళాశాలల్లో అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం, వనరులు అందించడాన్ని లక్ష్యంగా ఎంపిక చేసుకొని, విద్య,క్రీడలు సంగీతం వంటి రంగాలలో ప్రతిభను ప్రదర్శించిన వారికి ఆర్థిక సహాయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. చదువు ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు అని, విద్యను అభ్యసించే విద్యార్థులు తమ రంగాల్లో రాణించగలిగే సమర్థత కలిగిన ప్రతిభావంతులైన విద్యార్థుల విద్యకు, కలలకు ఆర్థిక పరమైన అవరోధాలు లేకుండా చూడటం తమ లక్ష్యంగా పెట్టుకుని యువతకు సాధికారత కల్పించడం ద్వారా సమాజంలో సుస్థిరమయిన అభివృద్ధికి, దీర్ఘకాలికమైన శ్రేయస్సుకు దోహదపడుతున్నామని తాము విశ్వసిస్తున్నామని ఎలక్ట్రోస్టీల్ - శ్రీకాళహస్తి వర్క్స్ సీఈఓ ఎస్ ఎన్ గోస్వామి తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతిభావంతులైన అభ్యర్థులను గుర్తించడం కోసం విద్యా సంస్థలతో ఈ సంస్థ సన్నిహితంగా పని చేస్తుంది. ఎంపికైన విద్యార్థులు ఉపకార వేతనాలను, ఉన్నత స్థాయిల్లో తమ చదువుని కొనసాగించడానికి అవసరమైన నిధులను అందుకుంటారు. సామాజిక వర్గాలకు మద్దతు ఇచ్చి ఉద్ధరించే తన ప్రయత్నాలకు ఎలక్ట్రోస్టీల్ అంకితమైంది. ఉభర్తే సీతారే కార్యక్రమ శాశ్వతమైన నిబద్ధతకు ఇది ఒక పరిపూర్ణ మైన ఉదాహరణ.

